ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 20.03.2025 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. వివిధ ప్రభుత్వ విభాగాల్లో సుమారు 522 కారుణ్య పోస్టులతో సహా, కొత్తగా నియమితులైన మొత్తం 922 మందికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొద్ది సేపటి క్రితం నియామక పత్రాలను పంపిణి చేశారు.

2. రాష్ట్రంలో రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను కట్టే దిశగా తమ ప్రభుత్వం పని చేస్తుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు.

3. 72 వ మిస్ వరల్డ్ పోటీలు తొలిసారి హైదరాబాద్ లో మే 10 నుంచి 31వ తేది వరకు జరుగుతాయి.

4. నాగర్ కర్నూల్ జిల్లా, దోమలపెంటలో శ్రీశైలం ఎడమగట్టు కాలువ టన్నెల్ లో జరిగిన ప్రమాదంలో చిక్కుకుని మరణించిన ఏడుగురి మృతదేహాలు గుర్తించడానికి ముమ్మర ప్రయత్నాలు కొనసాగుతున్నాయి.

**KOLUVULA PANDAGA:**

పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, పురపాలక విభాగాల్లో 522 కారుణ్య పోస్టులతో సహా మొత్తం 922 పోస్టుల్లో కొత్తగా నియమితులైన వారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాలను పంపిణి చేశారు. హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో బిల్డ్ నౌ పోర్టల్ ను లాంఛనంగా ప్రారంభించారు. దీంతో పాటు, జూనియర్ టెక్నికల్ అధికారులు , అసిస్టెంటు ఇంజినీర్ల

నియామక పత్రాలనూ అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ... కష్టానికీ, అభివృద్ధికీ మారు పేరు తెలంగాణ అన్నారు. కొందరు స్వప్రయోజనాల కోసం ప్రభుత్వంపై అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వం 2015లో భర్తీ చేసిన తర్వాత కారుణ్య ప్రాతిపదికన పోస్టులను తమ ప్రభుత్వం ఇప్పుడు భర్తీ చేసిందని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో విద్యార్థులు కీలకపాత్ర పోషించారని అన్నారు. తమ ప్రభుత్వం అన్ని సమస్యలను క్రమంగా అధిగమించి, అందరికి ఉపాధి కల్పిస్తుందని అన్నారు.

**సౌండ్ బైట్ ... ముఖ్యమంత్రి**

-----MSL

**పొంగులేటి**

రాష్ట్రంలో ప్రతి సంవత్సరం 4 లక్షల 50 వేల ఇండ్ల నిర్మాణం చేపట్టి , రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల వరకు ఇందిరమ్మ ఇండ్లను కట్టే దిశగా ప్రభుత్వం పని చేస్తున్నదని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. ఈరోజు ఖమ్మం జిల్లా - పెనుబల్లి, కల్లూరు మండలాల్లో పర్యటించి ఇందిరమ్మ గృహ నిర్మాణానికి , సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ... ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ పేదల కోసం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే , అభివృద్ధి పనులు కూడా చేస్తున్నామని అన్నారు. ఉగాది నుంచి సన్న బియ్యం సరఫరా చేస్తామన్నారు.

**PTC, KMM**

**MISS WORLD:**

72 వ మిస్ వరల్డ్ పోటీలు హైదరాబాద్ లో జరగనున్నాయి . మే 31న తుది పోటీ జరగనుంది. మే 7 నుంచి పలు ఈవెంట్లకు రాష్ట్రం ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ సందర్భంగా రాష్టంలోని అత్యుత్తమ పర్యాటక కేంద్రాలు , ఆరోగ్య సదుపాయాలు , విభిన్న ఆధ్యాత్మిక సంస్కృతులు, సినిమా, వినోద సదుపాయాలు , ఎంపిక చేసిన సాంస్కృతిక , ఆహార ప్రాసస్త్యం

వంటి పలు అంశాలను ప్రపంచ దేశాలకు ప్రదర్శించే అరుదైన అవకాశం లభించినట్లు - పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు. హైదరాబాద్ లో మిస్ వరల్డ్ సన్నాహక కార్యక్రమాలకు సంబంధించిన మీడియా సమాశంలో మంత్రి మాట్లాడుతూ... ఈ అవకాశాన్ని తెలంగాణ బ్రాండ్ ప్రతిష్టను ఇనుమడింప చేసేందుకు సంపూర్ణంగా వినియోగించుకుంటున్నట్లు చెప్పారు. మిస్ వరల్డ్ పోటీల వల్ల రాష్ట్ర పర్యాటక రంగం వైపు ప్రపంచ దృష్టి ఆకర్షితమవుతుందని, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని చెప్పారు.

**సౌండ్ బైట్ ... జూపల్లి**

రాష్ట్ర పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ మాట్లాడుతూ... తెలంగాణకు 2 వేల 5 వందల ఏళ్ళ ప్రాచీన చరిత్ర ఉందన్నారు. ప్రస్తుత మిస్ వరల్డ్, చెక్ రిపబ్లిక్ కు చెందిన క్రిస్టినా పిస్కోవా మాట్లాడుతూ... భారతీయ సంస్కృతి , భిన్నత్వం, ప్రేమ ఆప్యాయతలు తనను ఎంతో ఆకట్టుకున్నాయని అన్నారు.

----- MSL

**<u>సీతక్క</u>**

రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత ఇల్లు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మహబూబాబాద్ జిల్లా , బయ్యారం మండలంలో 15 కోట్ల రూపాయల తో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆమె శంకుస్థాపన లు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి... ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగులకు 57 వేల ఉద్యోగాలు కల్పించామని, అదేవిధంగా పదవ తరగతి , ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులకు రాజీవ్ యువ వికాసం ద్వారా నాలుగు లక్షల రూపాయలు ఇస్తామని , విద్యుత్ సరఫరా లేని మారుమూల గిరిజన ప్రాంతాలకు సౌర విద్యుత్తు ఏర్పాటు చేస్తామని, వ్యవసాయం కోసం పంపు సెట్లు

అందించి రైతులు రెండు సీజన్లలో పంటలు పండించుకునే విధంగా తగిన సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి అన్నారు.

**సౌండ్ బైట్ ... సీతక్క**

**పి.టి.సి, మహబూబాబాద్ జిల్లా**

**బ్రేక్**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

**SHAH – NAXAL**

కేంద్రం లోని నరేంద్రమోదీ ప్రభుత్వం నక్సల్స్ పట్ల కఠినంగా వ్యవహరిస్తూ ముందుకు సాగుతోందని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అన్నారు. అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నప్పటికి లొంగిపోని తీవ్రవాదులను ప్రభుత్వం ఎంతమాత్రం ఉపేక్షించబోదని స్పష్టం చేశారు. చత్తీస్ గడ్ లోని బీజాపూర్ – కాంకేర్ లలో భద్రతా దళాలు జరిపిన రెండు వేర్వేరు గాలింపు చర్యల్లో 22 మంది నక్సలైట్లు మరణించారని అమిత్ షా ఒక సామాజిక మాధ్యమం పోస్ట్ లో పేర్కొన్నారు. వచ్చే ఏడాది మార్చి 31 కల్లా నక్సల్ రహిత భారత్ గా మారుస్తామని ఆయన వెల్లడించారు.

**NSD**

**<u>బహిరంగ సభ ఏర్పాట్లు</u>**

వరంగల్ లో ఈనెల 27వ తేదీన భారీ బహిరంగ సభ నిర్వహించనున్న నేపథ్యంలో BRS కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు ఈరోజు సూర్యాపేట జిల్లా పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తారక రామారావు... బీఆర్ఎస్ పార్టీ నాయకులు తెలంగాణ ఉద్యమ సమయంలోను , పది సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలోనూ , ప్రతిపక్ష

నాయకులుగా నిత్యం ప్రజల కోసం పోరాటం చేస్తున్నా     రని అన్నారు. ఆరు నెలల్లో ఆరు గ్యారెంటీలు అమలు  చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ       -  ప్రజలను మోసం చేసిందని అన్నారు.

**PTC, Suryapet**

**ఎస్ఎల్బీసీ**

నాగర్ కర్నూల్ జిల్లా, దోమలపెంట లో  శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్బీసీ) టన్నెల్ లో జరిగిన ప్రమాదంలో చిక్కుకున్న ఏడుగురి కార్మికులను  గుర్తించడానికి ముమ్మర ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఆ ప్రదేశంలో ఉన్న స్టీల్, మట్టిని సహాయక బృందాలు తొలగిస్తున్నారు. బండరాళ్లను ఎస్కవేటర్ ద్వారా, లోకో ట్రైన్ ద్వారా బయటకు తరలిస్తున్నట్లు అధికారులు తెలియజేశారు. మట్టిని, రాళ్లను  కన్వేయర్ బెల్ట్ ద్వారా బయటకు పంపే ప్రక్రియ నిరంతరం కొనసాగిస్తున్నట్లు వివరించారు. నీటి ఊట   ,  మట్టి  పెళ్లలు  ఎక్కువగా ఉండటం తో యంత్రాలను, ప్రత్యేక నిపుణులను రంగంలోకి దించినట్లు అధికారులు తెలిపారు.

**పిటిసి, నాగర్ కర్నూల్**

**WEATHER:**

రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరమ్ ఆసిఫబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్లా, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో రేపు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలు వీస్తాయి. అలాగే అక్కడక్కడా వడగళ్ల వర్షాలు కూడా కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

**PN**

**ఎండ్**

ఆకాశవాణి  ప్రాంతీయ  వార్తలు సమాప్తం. తిరిగి    సాయంత్రం 7  గంట ల  05 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.